# మరణమునకు సంబంధించిన ప్రశ్నలు జవాబులు

మరణ భయములు అనేక రకములు, ఒకరు ఈ విధముగా మరియొక్కరు ఇంకొక విధముగా మరణమును గురించి భయపడుతారు. బస్సులో రైలులో చనిపోతామని భయపడుతూ వున్నారు. జలగండము, అగ్నిగండము, ఇలా అనేక గండాల గుండా కొందరైతే మరణము వస్తుందని చస్తూ బ్రతుకుతూ వుంటారు. అనుదినము మరణ భయముతో వున్నారు.

కొందరికి మరణము లేదని చెప్పినా వారి హృదయాంతరంగములో మరణభయము మెదలుతూనే వుంటుంది. జీవిత కాలమంతయు మరణ భయమునకు లోనైన వారిని విడిపించుటకు క్రీస్తు సిలువలో చనిపోయెనని, ఆయన పునరుద్ధాన శక్తి మరణభయము నుండి మనిషిని విడిపించునని బైబిలు గ్రంథములో వున్నది. (హెబ్రీ పత్రిక 2:14)

**1. మరణ భయము నుండి మనిషి విడిపించబడగలడా?**

**జవాబు** : అవును మరణ భయము నుండి మనిషి విడిపించబడగలడు. అందుకే క్రీస్తు చనిపోయి తిరిగి లేచెను. (హెబ్రీ పత్రిక 2:14)

**2. మరణానికి కారణమేమి?**

**జవాబు** : దేవుని ఆజ్ఞను అతిక్రమించుట పాపము. (యాకోబు 1:15) పాపము వలన వచ్చు జీతము మరణము. (రోమా 6:23)

**3. మనుషులు చనిపోయిన తరువాత అంతంలో ఏమి జరుగును?**

**జవాబు** : *"మరియు గొప్ప వారేమి మృతులైన వారందరు ఆ సింహాసనము యెదుట నిలువబడియుండుట చూచితిని. అప్పుడు గ్రంథములు విప్పబడెను.మరియు జీవ గ్రంథమును వేరొక గ్రంథము విప్పబడెను, ఆ గ్రంథముల యందు వ్రాయబడియున్న వాటిని బట్టి తమ క్రియల చొప్పున మృతులు తీర్పుపొందిరి సముద్రము తనలో ఉన్న మృతులను అప్పగించెను. మరణమును పాతాళలోకమును వాటి వశముననున్న మృతుల నప్పగించెను.వారిలో ప్రతి వాడు తన క్రియల చొప్పున తీర్పు పొందెను."* (ప్రకటన 20:12,13)

**4. చావు కాలమునకు ముందే మనిషి చనిపోవునా?**

**జవాబు**: అవును అధికముగా పాపము చేస్తే చావు కాలమునకు ముందే మనిషి చనిపోవలని యుండునని బైబిలు చెప్పుచున్నది. (ప్రసంగి 7:17)

**5. కొంత మందికి తాము చనిపోయే సమయము తెలిసే అవకాశమున్నదా?**

**జవాబు** : అవునని బైబిలు గ్రంథములో వ్రాయబడియున్నది. (కీర్తనలు 49:10) పౌలు భక్తుడు తన మరణమును గురించి ముందే తెలిపెను.(2 తిమోతి 4:6-8). పేతురు భక్తుడు తన మరణమును గురించి ముందే తెలిపెను. (పేతురు 1:13-17)

**6. మనిషి యొక్క మరణసమయము పొడిగించబడే అవకాశమున్నదా?**

**జవాబు** :అవును దేవుడు కనికరించి మనిషి మరణసమయమును పొడిగించే అవకాశము వున్నది. బైబిలు గ్రంథములో హిజ్కియా అను రాజుకు చావు సమయము సమీపమైనప్పుడు ఆయన దీనముగా ప్రార్థించగా దేవుడు అతని ఆయుష్కాలము 15 సంవత్సరములు పెంచెను. (2 రాజులు 20:1-6)

**7. కొంతమంది మరణం దేవుని దృష్టికి విలువైనదా?**

**జవాబు**: అవును *"యెహోవా భక్తుల మరణము ఆయన దృష్టికి విలువగలది"* (కీర్తనలు 116:15). *"అపాయము రాగా భక్తిహీనుడు నశించును. మరణ కాలమందు నీతిమంతునికి ఆశ్రయము కలదు."* (సామెతలు 14:32)

**8. మంచి మనుషులు అనగా నీతిమంతులు చని పోవుటకు కారణమేమి?**

**జవాబు**: *"నీతిమంతులు నశించుట చూచి యెవరును దానిని మనస్సు పెట్టరు. భక్తులైన వారు తీసుకొనిపోబడుచున్నారు. కీడు చూడకుండా నీతిమంతులు కొనిపోబడుచున్నారని యెవనికిని తోచదు."* (యెషయా 57:1)

**9. మరణం మనిషికి లాభమా, నష్టమా?**

**జవాబు** : క్రీస్తును రక్షకునిగా ఎరుగని వారికి చావు నష్టమైతే క్రీస్తును ఎరిగిన వారికి చావు లాభమే. బైబిలు గ్రంథములో పౌలు భక్తుడు ఈ విధముగా అన్నాడు "నా మట్టుకైతే బ్రతుకుట క్రీస్తే చావైతే లాభము" (ఫిలిప్పీ1:21)

**ప్రార్థన - యేసు ప్రభువా, నా పాపమును క్షమించడానికి మీరు సిలువలో మరణించి తిరిగి లేచారని నమ్ము చున్నాను. నా పాపములను క్షమించి, మరణభయము నుండి విడిపించి నాకు శాంతి నిమ్మని యేసు నామమున ప్రార్థించుచున్నాను తండ్రీ, ఆమెన్.**

---

**GALI GANGARAJU : (+91)94400 46393**

E-mail : JESUSCHRISTISLORDOFALL@hotmail.com
WWW.THEBIBLEFOUNDATION.COM